RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 18 Issue No. 4 Monthly April 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

BHAVAVEENA
Vol. 18, Issue. 4, April 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | ముదిగొండ శివప్రసాద్-చారిత్రక నవలలు-జాతీయ భావనలు | - బి. క్యాథరీన | 5 |
| 2. | శ్రీ పోతుల హన్మంతరెడ్డి భీమార్జున విజయాలు (నాటకం) | - డా॥. సి. నర్సింహులు | 10 |
| 3. | తెలుగులో చారిత్రక నవల | - డా॥. శిరీష ఈడ్పుగంటి | 13 |
| 4. | ఆధునిక తెలుగు కవిత్వం దారులు : పరిధుల పరిశీలన | - డా॥. గోనిపాటి ధర్మారావు | 16 |
| 5. | ఉనికి కోల్పోతున్న ఉపకులాలు - క్షీణిస్తున్న ప్రదర్శన | - డా॥. కొత్తిరెడ్డి మల్లారెడ్డి | 22 |
| 6. | కవిత్వమే కాదు.. కథనూ కొత్తకోణంలో చూపిన తిలక్ | - డా॥. ఎం. హరికృష్ణ | 28 |
| 7. | సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం - బంజారాలు | - డా॥. మూడే నాగేంద్ర నాయక్ | 32 |
| 8. | ప్రయోగాలకు వాకిలి - శ్రీశ్రీ సిప్రాలి | - డా॥. ఎన్. ఈశ్వర రెడ్డి | 37 |
| 9. | తెరచిన కళ్ళు నాటికలోని పాత్రలు మనో విశ్లేషణ | - డా॥. పెరుగుపల్లి బలరామ్ | 43 |
| 10. | చర్లపల్లి కట్టమైసమ్మ పండుగ - వైశిష్టత | - ఏర్పుల నరసింహ | 48 |
| 11. | స్త్రీవాదంలో 'ఓల్గా ' | - గాండ్ల విజయకుమారి | 53 |
| 12. | శ్రీరామ నవమి విశిష్టత | - కాపర్తి స్వరాజ్యం | 66 |
| 13. | భీష్ముడు - యుద్ధ వ్యూహాలు | - కుమ్మరి రాజు | 60 |
| 14. | కవిత్రయ మహాభారతంలో కర్ణుడు | - శ్రీ పట్ర నరసింహులు | 67 |
| 15. | తెలుగు దినపత్రికలు - సాహిత్యసేవ | - దారిశెట్టి లక్ష్మినరసింహం | 71 |
| 16. | ఆధునిక తెలుగు స్త్రీవాద కవిత్వం-నిషిద్ధాక్షరి ఒక పరిశీలన | - డా॥. పల్లా కృష్ణ | 74 |
| 17. | అప్పల్నాయుని కథల్లో రైతు జీవితం | - ఆచార్య కె. శ్రీదేవి & చంద్రబాబు | 80 |
| 18. | రవీంద్రనాథ్ టాగూర్ - ధర్మకర్త కథ - మానవీయ కోణంలో విశ్లేషణ | - కోనేటి శశికళ | 85 |
| 19. | కంచికి చేరని కథ నవలలోని సామాజిక స్పృహ - పరిశీలన | - తమ్మన నాగవెంకట హరిబాబు & డా॥. కె. బలరామ్ | 90 |
| 20. | సినారె కవిత - తాత్వికత దృక్పథం | - సి.హెచ్.నాగలక్ష్మి | 93 |
| 21. | ఎల్లి నవల : సంస్కృతి-మానవ హక్కుల మధ్య సంఘర్షణ | - డా॥. వెంకటరామయ్య గంపా | 98 |
| 22. | తెలుగు కథా ప్రక్రియకు పునాది - భండారు అచ్చమాంబ | - డా॥. పడాల జగన్నాథరావు | 104 |
| 23. | చైనా దేశపు 'కాల విజేత' | - డా॥. వెల్దండి శ్రీధర్ | 109 |
| 24. | సీతా సంసేవితం 'త్రిజట' స్వప్నం | - డా॥. వి. త్రివేణి | 113 |
| 25. | స్త్రీ ఆత్మగౌరవ ప్రదర్శిక 'కన్నతల్లి' | - ఆచార్య కొలకలూరి మధుజ్యోతి | 120 |
| 26. | ఎలక్ట్రానిక్ మాధ్యమాలు - తెలుగు భాషా వైవిధ్యం | - డా॥. బాశెట్టి లత | 125 |
| 27. | పాకుడురాళ్ళు నవలా ప్రాశస్త్యం | - నక్కా శ్రీనివాసరావు | 130 |
| 28. | విశ్వనాథ సత్యనారాయణ - రచన వైశిష్ట్యం | - డా॥. బూసి వెంకటస్వామి | 133 |
| 29. | A Study of Analysis in Girish Karnad's The Play... | - Dr. Kotaiah Veturi | 137 |
| 30. | Pawan Kalyan's Political Journey | - S Swaroop Sirapangi | 142 |
| 31. | A Study of Gujarati Trading Community ... | - Mary Varghese & Sebastian Joseph | 150 |
| 32. | A Survey Analysis on the Impact of Social Media.. | - Dr. Battu Kiritam | 158 |

BHAVAVEENA
Vol. 18, Issue. 4, April 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# శ్రీ పోతుల హన్మంతరెడ్డి భీమార్జున విజయాలు (నాటకం) – సామాజికాంశాల పరిశీలన

– డా॥. సి. నర్సింహులు, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, యం.వి.యస్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి), మహబూబ్‌నగర్, తెలంగాణ.

ఈ రోజుల్లో ప్రాచీనకథాంశముతోకూడి నూతనంగ రాయబడిన పద్యనాటకరచన భీమార్జునవిజయాలు.ఈ నాటకాన్ని నారాయణపేట జిల్లా, మద్దూరుమండలం, చింతలదిన్నె గ్రామవాసి శ్రీపోతుల హన్మంతరెడ్డి గారు రచించారు. ఈయన వ్యవసాయంచేస్తూ, సాహిత్య వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నాడు. సంగీతసాహిత్యములందు ప్రావీణ్యుడేగాక నాటక ప్రదర్శనలకు దర్శకత్వం వహించుచున్నారు. ఇతని రచనలు 1.భక్త తుకారాం 2.భక్త రామదాసు 3.భీమార్జున విజయాలు మొదలగునవి. ఇతరులు రచించిన నాటకాలకు పాటలు కూడా రచించారు.

ప్రస్తుతం నేను పరిశీలిస్తున్న పద్యనాటకము భీమార్జునవిజయాలు. ఈ కథాంశము సుప్రసిద్ధమైన మహాభారతమునుండి తీసుకోబడినది. ఇందలి కథ సభారణ్యవిరాటపర్వములసారాంశాన్ని సంక్షిప్తంగా చేసి శ్రీపోతుల హన్మంతరెడ్డిగారు నాటకంగా మలచినతీరు అద్భుతము.ఇందు నన్నయ్య సభాపర్వము, ఎఱ్ఱన అరణ్యపర్వము, తిక్కన విరాటపర్వముల కథాంశాలను కలగలిపి రచించినందువల్ల, నన్నయ్య ప్రసన్న కథా కలితార్థయుక్తి, తిక్కన నాటకీయత, ఎఱ్ఱన వర్ణనలేకాక పోతన మాధుర్యం కూడా కలగలిపినట్లుగా రచించాడు.

ఇతడు ప్రచారములో లేనికవి. పేరు కొరకు ప్రాకులాడకుండా, సన్మానాలు కోరకుండా, సాధారణ జీవితముతో వ్యవసాయం వృత్తిగావున్నాడు. ఆహార్యం చదివినమోటుమనిషి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇతను అమవాస్య చంద్రుడు.

ఇతని నాటకరచనల్లోని భీమార్జునవిజయాలు నాటకములోని కొన్ని సామాజికాంశాలును నేను పరిశీలించి, నూతనపద్యనాటక కవిని పరిచయంచేస్తున్నాను.

సమాజములో ఇరుగుపొరుగువారు అభివృద్ధిలోకి వచ్చి మంచిగబతికితె సహజంగానే చాలామందికి ఓర్వలేనితనము ఉండడమేకాక కుమిలిపోతూ, కొందరైతే అట్లు ఎదుగుతున్నవారికి ఏ అపకారము చేయడానికైనా వెనుకాడరు. ఈ విషయాన్ని కవి నాటక ప్రారంభములో శ్రీ కృష్ణుని పాత్రచేత ధుర్యోధనుని మనసును ఊహించాడు. అదే ప్రస్తుతసమాజములో జరుగుతున్నది.

మయసభ పరాభవము తరువాత కృష్ణుడూహించిన దుర్యోధనుని మనస్సు, నేడు ఎదుగుతున్న అన్నదమ్ములను గాని, పరులను గాని చూచి ఓర్వలేనివారి మనస్తత్వానికి సరిగ్గా ప్రతిబింబముగా కనిపిస్తుంది.

అట్టి పద్యమొకటి..

శ్రీయున్ సౌఖ్యములబ్బె పాండవులకిస్సీయంచు
దుర్యోధనుం
డేయేభంగుల గుందుచుండెనొ గదాయేకీడు
లూహించునో
దాయాదుల్తనమించుసంపదల నొందంచున్కటా!
శత్రుకేన్
శ్రేయక్కాములు పాండుసూనులకు నశ్రేయం
బెటోపన్నిలన్
దాయాదులు తమకన్నా అధికసంపదలతో ఉంటె
కుమిలిపోయేవారే ఎక్కువకదా.

గతమును గూర్చి ఆలోచన చేయరాదు. వర్తమానమును చూస్తూ,భవిష్యత్తును గురించి ఆలోచన

చేయాలి. గతాన్నిగురించి ఆలోచన చేయుడము స్వనాశనమే. వర్తమానాలోచన విజయానికి సంకేతం. కుందబము మంచిదికాదని కర్ణుడు ధర్యోధనునికి సూచిస్తాడు. ఇది నేటిసమాజానికి చక్కగా పనికి వస్తుంది.

హితుడా! నీవిటుసేయనేల తమబాహ్రప్రాణి కర్ణుండు దు
ర్ఘితమున్నెంచిన పాండవాధముల గర్వింతున్మ హాస్త్రాళిచే
న్గతమున్దల్చిటు కుందబోకుసుమీకాయంబు మీదే సుమా
సతతంబడ్డెద యానతిమ్ము కురువంశోద్ధార మీసేవకై.

చేసేపని ఏదైనా తొందరపడి నిర్ణయం తీసుకుంటే ఫలితముండదు. సత్ప్రాణాళిక లేకుండా పనికి పూను కుంటే అపజయమే కాని జయముండదు అను విషయాన్ని బాధపడుతున్న దుర్యోధనునికి శకునిచెప్పిన మాటలు ప్రస్తుత సమాజానికి సరిగ్గా వర్తిస్తాయి.

**శకుని మాట :**

తొందరపడకుడు, సత్ప్రణాళికలేనందుననే కదా! పాండవులకు మీరెన్నియపకారములొనర్చినను ఇంత వరకు బ్రతికి బట్టకట్టిరి. ఇక ఇప్పుడుచూడుడు, నా పాచికలతో పాండవులను కట్టుపుట్టములతో కారడవుల పాలొనరించకున్న, నేను సౌబలేయుడనే కాను.

కొంతమంది సమాజంలో ఎవరిదగ్గర బతుకుతారో వారికే అపకారంచేస్తే వాళ్ళనే తిన్నింటివాసాలు లెక్క పెట్టేవారని అంటారు. అంటే మనిషిని నమ్ముకుంటే ఎప్పుడైనా ద్రోహం చేస్తాడు. అదే కుక్కను నమ్ముకుంటే విశ్వాసంగా ఉంటుంది. అది యజమానికి ద్రోహం చేయదు. ఒకవేళ ద్రోహం చేసిందంటే అది పిచ్చికుక్కే అయ్యుంటుందని మహానీతివంతుడైన విదురుని కూడా దుశ్శాసనునిచే తిట్టించాడు కవి. ఇది సరిగ్గా ప్రస్తుత కాలంలో జరుగుతున్నదే.

తండ్రితోబుట్టువని దయతలచి నిన్ను
వాటముగ మెక్కి మాయింటివాసములనె
లెక్కబెట్టెడి నీకన్న కుక్కమేలు
పెక్కువాగకు నిటవెఱ్ఱి కుక్కవోలె!

దుర్యోధనుడు భీష్మాదిపెద్దలుచెప్పినమాటలు విన కుండా ఎదురుచెప్పిన సందర్భములో ధృతరాష్ట్రుడు విదురునితో ఇలా చెప్పాడు.

వసుధగొట్టుబంతెగిరి పైకొచ్చినట్లు
గాలితిత్తి నీటనుముంచ దేలినట్లు
పెద్దవారు పిన్నలకిల బుద్ధిజెప్ప
వీడెదురు మంచిచెడులెంత్రు విదురయిట్లు

పెద్దలు పిల్లలకు ఏదైనా చెప్పినప్పుడు తిరస్కరిస్తారు లేక చేయరు. వారికే చెప్తారు. ఇదే కదా మూర్ఖులైన పిల్లలు ఇప్పటికి లోకంలో చేస్తున్నది. ఇది సామాజికాంశమే.

ఈ ప్రపంచంలో నిజము మాట్లాడితే ఎంత ప్రమాదమో కృపాచారికి ద్రోణుని ద్వారా కవిచెప్పిన పద్యము.

నిజమాడ నిష్ఠురము ధర
నిజమాడకయుండెనేని నింద్యముగాదే
నిజముప్రియమా యాడక
నిజమవనిది ప్రియమైనను నింద్యమెపలుకన్

లోకంలో కొందరికి వినయముంటుంది. కాని విద్య ఉండదు. విద్య వినయాన్ని తేలేదని కృపాచారి ధర్మజున్ని మెచ్చుకొను సందర్భము ఎంతో అద్భుతమైన నీతి వాక్యము.

వినయముగలిగిన విద్యలేకుండును
విద్యగలుగలేదు వినయమిలను
విద్యవినయములతో వెలసిన మూర్తివి
ధరనుశుభము గలుగు ధర్మతనయ

ధృతరాష్ట్రుడు ధర్మరాజుతో పలికినమాటలు ప్రస్తుత సమాజానికి కూడా వర్తించుచున్నది.

భీముడు ఒక సందర్భంలో ధృతరాష్ట్రున్ని నిందించి నప్పుడు ధర్మరాజు వినయంతో చెప్పిన మాటలు ఇప్పటికి పెద్దలు పిల్లలను సమర్థించి మాట్లాడడం తెలిసిందే.

భీముడాడు మాటలకు నీవు బిడియపడకు
బాల్యచేష్టితముల్దర న్పాటిరావు

తండ్రిజనె నీవెతండ్రిపెత్తండ్రి మాకు
మేము నూటైగుదురమని మెలిగెదమిల

## ధృతరాష్ట్రుని మాట :

నాయన! ధర్మనందన! నీమాటలువిన్న నాకు మరల నా తమ్ముడగు పాండురాజే జ్ఞప్తికి వచ్చుచున్నాడు. అన్నదమ్ములన్నమీదట అకారణస్పర్ధలుప్పతిల్లుట వింతకాదు. ఇయ్యది లోకసహజము.

సమాజంలో మంచిమనిషితో కొట్లాట పెట్టుకునేవాడు అతడిని రెచ్చగొట్టి పోట్లాటకు దిగుతాడు. దుర్యోధనుడు ధర్మరాజును పాచికలాడుటకు రెచ్చగొట్టిన విధానాన్ని ఈ పద్యములో గమనిద్దాము.

ఆడిగెల్చిన వారిదౌ యోడుధనము
ఓడినది మాదెయనుకొంటయాడుతనము
మరలనాడిగైకొన్నచో మగతనమగు
అట్లు నిచ్చుటకిది పిల్లలాటగాదు

బాల్యములో పిల్లల మనసుపై ప్రభావముచూపే మాటలు పెద్దలు మాట్లాడకూడదు. పిల్లలలో కొందరిని సమర్ధించడము మరికొందరిని నిందించడము, అసహ్యించుకోవడము సరైన పద్ధతి కాదు. ఈ విధంగా చేయడంవల్ల పిల్లల మనసులలో ఈర్ష్య, అసూయ, ద్వేషం, పగ పెరిగి వంశనాశనానికే దారి తీస్తుందను విషయం ఈ పద్యం ద్వారా స్పష్టంగా తెలుస్తుంది.

పాలమనసు గలుగు పసితనంబునాడె, పాండవ కౌరవ పగలురగిలె
పాండవులన మీకు పక్షపాతము గలుగ, యదిమాల విషబీజమయ్యి మొలిచె
ఆ విషబీజాలె కసిద్వేషముల మేసి, ప్రతికారశాఖలతొ ప్రభలమందె
యిట్టి వృక్షపునీడనెట్టు నెగులునింక, పాండవులని యెడి పచ్చగడ్డి
విదురకృపద్రోణభీష్మ కోవిదులు మీకు
తగదు తగదింక ఇటువల్క ధర్మబోధ
యిచ్చవచ్చిన నుండుడి రచ్చనింక
యిచ్చలేకున్న పోవచ్చు రచ్చవీడి

ఈవిధంగా ఈ భీమార్జునవిజయాలు అను నాటకంలో నేటి సమాజంలో జరుగుతున్న అనేక సామాజికాంశాలు చాలా ఉన్నాయి. సాహిత్యంలో కొత్త అంశాలు, పాత అంశాలు అనేవి నిరంతరం ఉంటాయి. ఇదే విషయము నాటక ప్రారంభంలో నటి అడిగిన ప్రశ్నకు కవి సూత్రధారి చేత చెప్పించిన మాటలు నిత్యనూతనములని నేను భావిస్తున్నాను. అవి

## సూత్రధారుడు :

ఓసి! నీవెర్రికాలిపోను! నాటకంబులో కొత్తపాత్ర లేమిటి! ఆడనివారికది నాటకము కొత్తది. ఆడిన నాటకమే ఆడిన వారికి పాతది. ప్రేక్షకులు తొలుతజూచిన కొత్తదే. చూచినదే మరలమరల చూచిన అయ్యది పాతదే అంటారు.

నిజమే! తెలువని అంశాలు ఎంత పాతవైనా కొత్తవి గానే అనిపిస్తాయి. తెలిసిన అంశాలు కొత్తవైనా పాతవిగా అనిపిస్తాయి. అంశము కాలానికి సంబంధము కాదు. మనసుకు సంబంధించినది.

ప్రస్తుతము ఒక అంశము మనము విని ఇది చాలా కొత్తగా వుంది, బాగుందంటే నీకింకా తెలియదా, అయితే నీవింకా అప్‌డేట్ కాలేదన్నమాట, అనే మాట మనకు వినిపిస్తుంది. నిజమే, మనకది కొత్తది. కొన్ని అంశాలు పాతవైనా, మనకు కొత్తగా అనిపిస్తాయి, కనిపిస్తాయి. వాటినే నిత్యనూతనమంటారు కదా. అట్లే ఈ భీమార్జున విజయాలను నాటకములో ఇప్పటి కవి శ్రీ పోతుల హన్మంతరెడ్డి రచించిన ప్రాచీనకథాంశము గల నూతన పద్యనాటకము.

## ఆధార గ్రంథాలు :

1. భీమార్జున విజయాలు ( పద్య నాటకము ) - పోతుల హనుమంతురెడ్డి
2. మహాభారతము సభాపర్వము - నన్నయ.
3. మహాభారతము విరాటపర్వము - తిక్కన.